# విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

**9581419999**



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక

సంపుటి : 14 • సంచిక : 44 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi బుధవారం 25 ఫిబ్రవరి 2026 • పేజీలు : 8 • వెల 2/-


## నేటినుంచి ఇంటర్ పరీక్షలు

- **భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు**
- **పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**

**హైదరాబాద్,ఫిబ్రవరి24** ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

## ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

- **యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు**
- **యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి ( **చట్టం న్యూస్** ): : ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు

మిగతా 2వ పేజీలో..

## గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్లు

- **ప్రభుత్వ పరిశీలనలో అంచనాలు**
- **మండలిలో ప్రశ్నలకు మంత్రి నిమ్మల సమాధానం**

**అమరావతి,ఫిబ్రవరి24 (చట్టం న్యూస్):**గుంటూరు ఛానల్ ఆధునీకరణకు 369 కోట్ల రూపాయలతో అంచనాలు రూపొందించారని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ అంచనాల అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.370 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసిందన్నారు. అయితే.. 2021లో ఆ నిధులను రద్దుచేస్తూ కొత్త అంచనాలు రూపొందించాలని నిర్ణయించినట్లు గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.369 కోట్లతో పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. గుంటూరు ఛానల్ ఆధునీకరణపై ఏపీ శాసనమండలిలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ప్రశ్న లేవనెత్తారు. గుంటూరు ఛానల్ సంబంధిత కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మంగళగిరి పట్టణం నుంచి మురుగు నీరంతా ఈ ఛానల్‌లో కలుస్తోందని చెప్పారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ఛానల్ మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గ పరిధిలో ఉండటంతో ఆయనే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమంతరావు ప్రశ్నపై నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిస్తూ.. ఛానల్ పొడిగింపునకు రూ.285 కోట్లు విడుదల చేశామని మంత్రి నిమ్మల వెల్లడించారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గుంటూరు ఛానల్‌లో మురుగు కలవకుండా చూడాలని, దీనిపై మంత్రి నారా లోకేశ్ కూడా స్పందించి చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజా కోరారు. దీనిపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ.. మొదటి దశ కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేయాలని నిర్ణయించామని తెలిపారు.



# వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో
# 20 కోట్ల లడ్డూల తయారీ

- **2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగం**
- **రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ**
- **ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగానే కల్తీ జరిగిందని చెప్పా**
- **అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారు**
- **కల్తీపై దేవుడే తనతో విషయాలు వెల్లడించేలా చేశారు**
- **మహాపాపం' పేరిట లడ్డూ కల్తీ పై అసెంబ్లీలో బాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్**



**అమరావతి,ఫిబ్రవరి24 (చట్టం న్యూస్)::** వైకాపా హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని ఆక్షేపించారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'మహాపాపం' పేరిట వైకాపా హయాంలో లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆయన వివరించారు. రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించింది. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించాం. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారు. 2019-24 మధ్య 59.71లక్షల లీటర్ల కల్తీ నెయ్యి వినియోగించారు. రూ.231.51 కోట్ల అక్రమాలు జరిగాయి. ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారు. ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలింది. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని నేను సొంతంగా ఏమీ చెప్పలేదు. ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పా. ఆ భగవంతుడే నాతో చెప్పించాడని చంద్రబాబు అన్నారు. గత వైసీపీ పాలనలో ఎన్నో విధ్వంసాలు చూశామని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. దేవాలయాలపై దాడులు జరిగాయని ప్రశ్నిస్తే కేసులు పెట్టారన్నారు. రాముడి విగ్రహం ధ్వంసం చేశారని ప్రశ్నిస్తే తనపైనే దాడికి దిగారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రక్షాళన కోసం ఈవోను నియమించామని చెప్పారు. తన దృష్టికి వచ్చిన నేషనల్ డైయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ రిపోర్ట్ వివరాలు వెల్లడించానని తెలిపారు. శ్రీవారి లడ్డూ విషయంలోనే కాదు.. అనేక విషయాల్లో తప్పు చేశారంటూ వైసీపీ నేతలపై ఆయన మండిపడ్డారు. కుట్ర కోణాన్ని గుర్తించి తగిన

మిగతా 2వ పేజీలో..

## పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

- **రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు**
- **అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

**అమరావతి,ఫిబ్రవరి24 ( చట్టం న్యూస్ )::** ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో

మిగతా 2వ పేజీలో..

## కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్షపడాల్సిందే

- **ఆనాటి బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు**
- **రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని రుజువయ్యింది**
- **అసెంబ్లీలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**అమరావతి,ఫిబ్రవరి24 ( చట్టం న్యూస్ )::** కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్ష పడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు వాడారో ఆ పెరుమాళ్లకే తెలియాలి. జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు చెప్పింది. అది నెయ్యే కాదని సీబీఐ రిపోర్టు ఇచ్చింది. ఇది ధర్మానికి సంబంధించిన విషయం. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి. తితిదే పాత బోర్డును జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారు? అంటే ఆయనకూ భాగం ఉన్నట్టే కదా?' అని పవన్ అన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో నెయ్యి ఉపయోగించలేదని ఇప్పటికే తేలిపోయిందన్నారు. నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ అబద్దాలు చెబుతోందని.. అందుకే తాము వివరణ ఇవ్వాల్సి వచ్చిందని పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని.. నెయ్యి కావాలంటే పాల నుంచే కాదు రసాయనాల నుంచీ తయారు

మిగతా 2వ పేజీలో..



## కొండప్రాంతాల్లో రహదారుకలు అడవితల్లి బాట

**రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలు**

**అసెంబ్లీలో ప్రశ్నకు మంత్రి నాదెండ్ల సమాధానం**



**అమరావతి,ఫిబ్రవరి24( చట్టం న్యూస్ ):** : గిరిజన గ్రామాలు, కొండ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాల కోసం 'అడవితల్లి బాట' కార్యక్రమం చేపట్టినట్లు అసెంబ్లీలో మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రూ.1,077 కోట్లతో ఈ కార్యక్రమం అమలవుతోందని.. దీని ద్వారా సుమారు 4 వేల కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం జరుగుతోందని మంత్రి వివరించారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు తొమ్మిదో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ 'అడవితల్లి బాట' కార్యక్రమంపై ప్రశ్న లేవనెత్తారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సభలో లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమాధానం ఇచ్చారు. మన్యం ప్రాంతంలో సరైన రోడ్లు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడేవారని

మిగతా 2వ పేజీలో..

## పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు

- **అవసరమైన ఉపకరణాల సరఫరా**
- **అసెంబ్లీలో మంత్రి అచ్చన్నాయుడు**



అమరావతి,ఫిబ్రవరి24( **చట్టం న్యూస్** ): : పశు వైద్యశాలల్లో సౌకర్యాలు, ఉపకరణాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి అచ్చన్నాయుడు తెలిపారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా

మిగతా 2వ పేజీలో..

## మృతి చెందిన సభ్యులకు అసెంబ్లీ సంతాపం

అమరావతి,ఫిబ్రవరి24 ( **చట్టం న్యూస్** ):: మంగళవారం శాసనసభలో పలువురు దివంగత నేతలకకు నివాళి అర్పించారు. ఇటీవల మరణించిన పలువురు మాజీ శాసనసభ్యులకు సభ సంతాపం తెలియజేసింది. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి, విజయవాడ వెస్ట్ మాజీ ఎమ్మెల్యే ఆసిఫ్ పాషా, రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర ప్రసాద్, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే గంటె సుమన్,

మిగతా 2వ పేజీలో..

## కల్తీపాల ఘటనలో వ్యాపారి గణెశిశ్‌పై కేసు

**పాలల్లో యూరియా, డిటర్జెంట్ పౌడర్ గుర్తింపు**

**విచారణాధికారి వెల్లడి**

**రాజమండ్రి,ఫిబ్రవరి24 ( చట్టం న్యూస్ )::** రాజమండ్రి కల్తీ పాల ఘటనపై విచారణ అధికారి కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ విచారణ చేపట్టారు. పాల వ్యాపారి అడ్డాల గణెళిష్ నిర్వహిస్తున్న వరలక్ష్మి డెయిరీని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ దేవకుమార్ మాట్లాడుతూ.. పాల వ్యాపారి గణెళిష్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. నిందితుడిపై వివిధ సెక్షన్ల నమోదు చేశామని వెల్లడించారు. పాల వ్యాపారి గణెళిష్ వరలక్ష్మి మిల్క్ డెయిరీని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నాడని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, లాభాపేక్షతో

మిగతా 2వ పేజీలో..

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ**

**మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్**

భోపాల్,ఫిబ్రవరి24( **చట్టం న్యూస్** ):: భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం



మిగతా 2వ పేజీలో..

# వైకాపా హయాంలో కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూల తయారీ

**మొదటి పేజి తరువాయి..**

చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. 59.71లక్షల కేజీల రసాయనాలతో కూడిన నెయ్యిని లడ్డూ తయారీలో వినియోగించారని వివరించారు. తద్వారా రూ. 234.51 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారంటూ వైసీపీ అగ్రనేతలపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాబ్‌ల కళ్లుగప్పి నెయ్యి టెండర్లు దక్కించుకున్నారని విమర్శించారు. 2019 - 24 మధ్య రసాయనాలతో తయారు చేసిన నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని పేర్కొన్నారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని సీఎం చంద్రబాబు గణాంకాలతో సహా వివరించారు. 2026 జనవరి 23న ఈ కల్తీ లడ్డూ వ్యవహారంలో సీబీఐ చార్జ్‌షీట్ వేసిందని గుర్తు చేశారు. అలిపిరి ఘటనలో శ్రీవేంకటేశ్వర స్వామి వారే తన ప్రాణాలను కాపాడారని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. కల్తీ నెయ్యి వినియోగం లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సిట్ వేయాలని ఆలోచించినట్లు ఏపీ సీఎం తెలిపారు. సిట్ ఏర్పాటును వైసీపీ నేతలు సుప్రీంకోర్టులో సవాల్ చేశారని గుర్తు చేశారు. రాజకీయ వివాదం ఉండొద్దనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో సిట్ ఏర్పాటు చేశామని వివరించారు. సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీం సూచించిందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపిందని పేర్కొన్నారు. సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసిందని గుర్తు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినందుకే ఏకసభ్య కమిటీ అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సీబీఐ రిపోర్టుతోపాటు ఫోరెన్సిక్ ఆధారాలను ప్రజలకు వివరిస్తున్నామని చెప్పారు. 2020 జనవరి, ఫిబ్రవరిలో టెండర్ల నిబంధనలు మార్చారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నాణ్యతా ప్రమాణాలకు సైతం వారు తిలోదకాలిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022 మేలో భోలేబాబా సంస్థపై ఫిర్యాదు, విచారణకు ఆదేశించారన్నారు. 2022 ఆగస్టులో బీటా సిటోస్టిరాల్‌తో రసాయనాలు కలిశాయని నివేదిక వచ్చిందని చెప్పారు. అఈఃఖీఎ ల్యాబ్ రిపోర్ట్ వస్తే.. దానిని సైతం తొక్కిపెట్టారన్నారు. 2024 జులై 23న రిపోర్ట్ వచ్చిందని.. అందులోని అంశాలనే భగవంతుడు తనతో చెప్పించాడని సీఎం చంద్రబాబు తెలిపారు.

జంతు కొవ్వు కలిసిందని తాను సొంతంగా చెప్పలేదని స్పష్టం చేశారు. రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధనను సైతం తొలగించారన్నారు. 2019 ఆగస్టులో టెండర్ నిబంధనల్లో సడలింపు చేశారని చెప్పారు. టర్నోవర్, పాల సేకరణ సామర్థ్యాన్ని కూడా తగ్గించారని పేర్కొన్నారు. 2020 జనవరిలో శ్రీ వైష్ణవి ప్లాంట్‌ను తనిఖీ చేసి.. ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా నెయ్యి సరఫరాకు అనుమతి ఇచ్చారన్నారు. కేజీకి రూ.329 చొప్పున భోలేబాబాకు నెయ్యి సరఫరా ఆర్డర్ ఇచ్చారని పేర్కొన్నారు. 2022 జూన్‌లో ఫతేపూర్‌లోని భోలేబాబా ఎ÷-లాంట్ తనిఖీ చేసి.. డబ్బులు ఇవ్వలేదని ఆ సంస్థపై అనర్హత వేటు వేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఒక పథకం ప్రకారం తిరుమల పవిత్రతను దెబ్బ తీసేందుకు కుట్ర చేశారంటూ వైసీపీ నేతలపై సీఎం చంద్రబాబు మండిపడ్డారు. తిరుమలకు ఏ మతస్థులైనా రావొచ్చునని.. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వస్తే డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించారని చెప్పారు. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికొదిలేశారన్నారు. నాటి టీటీడీ బోర్డు చైర్మన్ పీఏ చిన్నఅప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారని చెప్పారు. ఇవన్నీ నాటి టీటీడీ చైర్మన్, బోర్డుకు తెలిసే జరిగాయని తెలిపారు. నాడు లడ్డూలో నాణ్యత తగ్గిపోయిందని చాలా ఆరోపణలు వచ్చాయని గర్తు చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు.

నాటి టీటీడీ చైర్మన్ పీఏ చిన్నప్పన్న రూ.4.5 కోట్ల లంచం తీసుకున్నారన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో టెండర్లు దక్కించుకుని రసాయనాల నెయ్యి సరఫరా చేశారని తెలిపారు. కల్తీ నెయ్యి తయారీకి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు దర్యాప్తులో తేలిందని సీఎం చంద్రబాబు వివరించారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులకు శిక్షపడాల్సిందే

**మొదటి పేజి తరువాయి..**

చేయొచ్చని నిరూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేత తప్పుచేశారని తానెక్కడా చెప్పలేదని.. అప్పటి టీటీడీ పాలకమండలి తన బాధ్యత నిర్వహణలో విఫలమైందని విమర్శించారు. తాము ఏ ఒక్కరిపైనా ఆరోపణలు చేయడం లేదని.. జగన్ నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం అన్నారు. నాటి టీటీడీ బోర్డు సభ్యులను మాజీ సీఎం జగన్ ఎందుకు వెనకేసుకొస్తున్నారని ప్రశ్నించారు. 'దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవచ్చని జగన్ చెబితే సరిపోయేది.. వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగస్వామ్యం ఉన్నట్టే కదా?' అని అనుమానం వ్యక్తం చేశారు పవన్. అసలు నెయ్యిలో రసాయనాలు కలవలేదని వైసీపీ నేతలు చెప్పడమేంటని నిలదీశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు కుట్ర జరిగిందని సిట్ తేల్చిందని చెప్పారు. నచ్చినవారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకు నిబంధనలు సడలించారని పవన్ ఆరోపించారు.

రూ.20 కోట్ల లడ్డూలు రసాయనాల నెయ్యితో తయారైనట్టు తేలిందని, రసాయనాలతో తయారైన లక్ష లడ్డూలను అయోధ్యకు పంపారని ఈ సందర్భంగా పవన్ తెలిపారు. కల్తీ నెయ్యి కేసులో దోషులెవరైనా శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారాయన. ఆ నెయ్యిలో.. ఏ రసాయనాలు ఉన్నాయో శ్రీవారికే తెలియాలన్నారు డిప్యూటీ సీఎం. నెయ్యిలో జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ రిపోర్టు ఇచ్చిందని.. అది అసలు నెయ్యే కాదని సీబీఐ సిట్ రిపోర్ట్ ఇచ్చిందని తెలిపారు. ఇది స్వామివారికి కాకుండా ఇతర ఏ మతానికి జరిగినా దేశం గగ్గోలు పెట్టేదని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

**మొదటి పేజి తరువాయి..**

గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతం గా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ-ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ-ఇండియా, యాంటీ-గ్రోత్ పార్టీగా విమర్శించారు. 'యువతకు కాంగ్రెస్ 'నంగి' పార్టీగా కనిపిస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడు తున్నాయి.

## పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

**మొదటి పేజి తరువాయి..**

విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ÷ఖ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు. క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

## పశు వైద్యశాల ఆధునీకరణకు చర్యలు

**మొదటి పేజి తరువాయి..**

మందుల సరఫరా చేస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాలు సందర్భంగా రాష్ట్రంలోని పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుసమాధానం ఇచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమైన శాఖలకు తాళాలు వేశారని.. అన్ని శాఖల్లో నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారని విమర్శించారు. ఇబ్బందులను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి వివరించారు. వెటర్నరీ ఆసుపత్రుల భవనాలు చాలా వరకు శిథిలావస్థకు చేరాయని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో నాబార్డ్ నిధులతో 326 భవనాలు మంజూరు చేశామని.. వాటిలో కొన్ని భవనాల నిర్మాణాలను అప్పట్లో పూర్తి చేశామని గుర్తుచేశారు. అయితే.. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక కొత్త భవనాల నిర్మాణం నిలిపేసిందన్నారు. ఈ ఏడాది బ్జడెట్‌లో భవనాల మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు. త్వరలోనే వైద్యులు, సిబ్బంది నియామకాలు చేపడతామని మంత్రి అచ్చెన్నాయుడు సభలో ప్రకటించారు.

## మృతి చెందిన సభ్యులకు అసెంబ్లీ సంతాపం

**మొదటి పేజి తరువాయి..**

శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండు అప్పల సూర్యనారాయణ, తాడేపల్లిగూడెం మాజీ ఎమ్మెల్యే ఈలి వరలక్ష్మి, రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే రత్నాబాయి మృతి పట్ల సభ సంతాపం తెలిపింది. ప్రజా జీవితంలో వారు చేసిన సేవలను సభకు వివరించారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. మాజీ శాసనసభ్యుల మృతికి గౌరవసూచకంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## కల్తీపాల ఘటనలో వ్యాపారి గణేశ్‌పై కేసు

**మొదటి పేజి తరువాయి..**

పాలల్లో నీళ్లు కలిపి ప్రజలకు పోసేవాడని చెప్పారు. ఈ నెల 14వ తేదీన పాలు తక్కువగా సేకరించడం వల్ల పాలు చిక్కగా కనిపించేందుకు యూరియా, డిటర్జెంట్ పొడి, నూనె వంటి పదార్థాలు కలిపి కల్తీ చేశాడన్నారు. కల్తీ చేసిన పాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయడం వల్ల కూలెంట్ ఆయిల్ లీకై పాలు కలుషితమయ్యాయని తెలిపారు. అందువల్లే పాలు చేదుగా ఉన్నాయన్నారు. కల్తీ పాల ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఆదివారం వరకు ఇద్దరు మృతి చెందగా.. సోమవారం మరో ముగ్గురు చనిపోయారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాధాకృష్ణమూర్తి, ఎన్ శేషగిరిరావు, తాడి రమణి మృతి చెందారు. మరికొంతమంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఏపీ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ వీర పాండ్యన్ స్పందించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి ఖర్చులను ఏపీ ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారు వైద్యులను వెంటనే సంప్రదించాలని వీర పాండ్యన్ సూచించారు.

## భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

**మొదటి పేజి తరువాయి..**

స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

## కొండప్రాంతాల్లో రహదారుకలు అడవితల్లి బాట

**మొదటి పేజి తరువాయి..**

మంత్రి అన్నారు. అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం కోసం డోలీల ద్వారా రోగులను తరలించాల్సి వచ్చేదని చెప్పుకొచ్చారు. ఈ పరిస్థితిని మార్చాలనే ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'అడవితల్లి బాట' కార్యక్రమాన్ని చేపట్టారని నాదెండ్ల మనోహర్ వివరించారు. అలాగే ఒడిశా సరిహద్దులోని కొటియా గ్రామాల సమస్యను కొణతాల రామకృష్ణ సభలో ప్రస్తావించారు. ఈ గ్రామాల ప్రజలు రెండు రాష్టాల్లో ఓటుహక్కును కలిగి ఉన్నారన్నారు. అయితే.. ఏపీ అధికారులు అక్కడికి వెళ్లకుండా ఒడిశా పోలీసులు అడ్డుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం జోక్యం చేసుకుని త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు.

## ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్‌కు ఏర్పాట్లు పూర్తి.

**మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి.**





**పెగడపల్లి ఫిబ్రవరి 24 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మోడల్ స్కూల్ లో రేపు జరగబోవు ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఏర్పాట్లు అన్ని పూర్తయినట్టు ప్రిన్సపాల్ ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సెంటర్లో మొత్తం విద్యార్థులు ఫస్టియర్ 249.సెకండ్ ఇయర్ 219 విద్యార్థులు ఎగ్జామ్ రాయబోతున్నారు. కావున ఎగ్జామ్ రాయబోవు విద్యార్థులు సకాలంలో అనగా 8:30 ఎమ్ వరకు సెంటర్ కి చేరుకొని ప్రశాంతంగా ఎగ్జామ్ రాయాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలిపారు. ఎగ్జామ్ టైం 9 నుంచి 12 గంటల వరకు కావున విద్యార్థులు 9:00 తర్వాత ఎట్టి పరిస్థితుల్లో సెంటర్లోనికి అనుమతించబడదు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



**కొడిమ్యాల, ఫిబ్రవరి 24(చట్టం) :** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతకై ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కాంప్లెక్స్ హెచ్ఎం ఎ.విజయేందిర ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొడిమ్యాల, మల్యాల, పెగడపల్లి మండలాల తెలుగు భాషోపాధ్యాయులకు మంగళవారం సముదాయ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్పీలు శేషగిరి, నరేష్ లు విద్యార్థులకు అధిక మార్కులు సాధింపచేయుటలో ఉపాధ్యాయుల కృషి, బోధన గురించి పలు మెలకువలను వివరించారు. జిల్లా విద్యాధికారి కె.రాము నూతనంగా ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షల ప్రత్యేక టైం టేబుల్ ను ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డా.గంగాధర్, వెంకటరమణ, జనార్ధనాచారి, బాలరాజు, సత్యనారాయణ, బ్యూలా, నివేదిత, వనజ, ఆయా మండలాల తెలుగు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఓరియంటేషన్ ప్రోగ్రాం.

**ఎంపీడీవో ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో.**



**పెగడపల్లి ఫిబ్రవరి 24 ( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్పంచుల ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా పెగడపల్లి మండలంలోని గ్రామ సర్పంచులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఆధ్వర్యంలో, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్ సెంటర్)లో నిర్వహించడం జరిగింది.

ఓరియంటేషన్ ప్రోగ్రాం ద్వారా సర్పంచులకు పాలన, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు విధానం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామ స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వం కోసం ఈ శిక్షణా కార్యక్రమం ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల సర్పంచులు, మల్యాల, కొడిమ్యాల, ధర్మపురి, బుగ్గారం, ఎండపల్లి, వెల్గటూర్, మండలాల సర్పంచులు పాల్గొన్నారు.

## ముత్యం వెంకన్నకు జన్మ దిన శుభాకాంక్షలు


**మహబూబాబాద్ జిల్లా గౌడ సంఘం నాయకులు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24,(చట్టం న్యూస్) :** గౌడ జాతి ముద్దు బిడ్డా స్నేహశీలి మృదు స్వభావి, గౌడ జాతి కోసం మరియు నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం అనునిత్యం పనిచేసే నాయకుడు ప్రజల మధ్యన వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న మనసున్న మనిషి రాజకీయంగా ఎన్ని సమస్యలు ఎదురైన ఎదురొడ్డి నిలిచిన లెజెండ్ లీడర్ 36వ వార్డ్ కౌన్సిలర్ ముత్యం వెంకన్న గౌడ్ జన్మదిన సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెర్రీ పోతుల వెంకన్న గౌడ్ మరియు జిల్లా గౌడ సంఘం నాయకులు పెద్ది వెంకన్న గౌడ్, వడ్లకొండ సుభాష్ గౌడ్, లింగాల వీరభద్రం గౌడ్,గండి వీరేందర్ గౌడ్, గంధసిరి వేణు గౌడ్,ముంజాల రాజేందర్ గౌడ్,గడ్డం విజయ్ గౌడ్ తదితరులు కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరేఎన్నో జరుపుకోవాలని ముందు ముందు మంచి రాజకీయ పదవులు అనుభవించాలని పేద ప్రజల కోసం పనిచేయాలని కోరారు.

## గోడ గడియారాలు ఏర్పాటు చేయాలి

**కొడిమ్యాల, ఫిబ్రవరి 24(చట్టం) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25(నేటి)నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. గత ఏడాది మాదిరిగానే ఈ సారీ కూడా జగిత్యాల జిల్లాలోని పరీక్షా కేంద్రాల్లోని ప్రతి పరీక్షా గదిలో గోడ గడియారం ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఫలితంగా విద్యార్థులకు సమయంపై స్పష్టత ఏర్పడి ప్రశాంతంగా పరీక్షలు రాసే వీలుంటుందని అంటున్నారు.



# ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కొర్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పౌడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి. రాజమండ్రిలో మాత్రమే ఇప్పుడు బయటపడ్డది. ప్రభుత్వం మేలుకోకుంటే మరిన్ని ఘటనలు రావచ్చు.

## గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

### నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు

హైదరాబాద్,ఫిబ్రవరి24 :కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే. 2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

## వైరాలో భారీగా గంజాయి పట్టివేత

### వాహనాల తనిఖీలో పట్టుబడ్డ వైనం

ఖమ్మం,ఫిబ్రవరి24 : ఖమ్మం జిల్లా వైరాలో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా రవాణా అవుతున్న 101.2 కిలోల ఎండు గంజాయితో పాటు 2.7 కిలోల హాషీష్ ఆయిల్‌ను పోలీసులు పట్టుకున్నారు. మంగళవారం ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ అనుమాస్పదంగా ఉన్న హర్యానా నెంబర్ ప్లేట్ కలిగిన కారును ఆపి చెక్ చేసింది. తనిఖీల్లో గంజాయి, హ్యాషిష్ ఆయిల్ బయటపడింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన మహమ్మద్ అస్లాంను పోలీసులు అరెస్ట్ చేశారు. కారు, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. వైరా ఎక్సైజ్ స్టేషన్‌కు నిందితుడిని అప్పగించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల విలువ సుమారు 67.20 లక్షల రూపాయలుగా తెలుస్తోంది.

# ఎంతకాలం ఉంటానో తెలియదు..

- అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు
- నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య

**వాషింగ్టన్,ఫిబ్రవరి24 :** నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్‌స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు.2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు.


# 5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

**హైదరాబాద్,ఫిబ్రవరి24 :** రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్స్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీప్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జ్గ÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా క్యూ.ఆర్ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

## మత్తుపదార్థాల జోలికి వెళ్ళకండి



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 24 చట్టం ప్రతినిధి :** సోమవారం నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో అడవినెక్కలం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సుని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా ఏర్పాటు చేశారు

ఈ కార్యక్రమంలో నవజీవన్ బాలభవన్ జోనల్ కోర్డినేటర్ ఱ. వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం కేవలం మీ భవిష్యత్తు ను మాత్రమే కాదు, మన దేశ భవిష్యత్తును కుడా ప్రమాదం లోకి నెట్టుతుంది. అని, మత్తుపదార్థాలైన ఆల్కహాల్, పొగాకు, గంజాయి లాంటివాటి వినియోగం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తుతాయన్నారు. ముఖ్యంగా యువత వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు, మొదట్లో సరదాగా తీసుకునే మత్తపదార్థాలు క్రమేపీ నియంత్రణ కోల్పోయి మత్తుకు బానిసలు అవుతారనిన్నారు అని, చెడు అలవాట్లు అనేవి ఒకరు నుంచి ఒకరు అలవాటు పడి తీవ్ర ప్రమాదస్థాయికి చేరుకుంటరని, క్యేన్సర్, మరియు ఇతర ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని స్నేహితులు కానీ మరి ఏ ఇతర వ్యక్తులు కానీ మాదక ద్రవ్యాలపై ప్రలోభపెడితే కచ్చితంగా వద్దు అని చెప్పాలని అన్నారు

అనంతరం నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ ్రా. విజయకుమార్ ఒ చీ. దేవమని మాట్లాడుతూ మత్తు పధార్థాలతో బ్రతుకు దుర్భరం చేసుకోవద్దు అని, మత్తుపదార్థాల వలన ఆరోగ్యం క్షీణించడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయి కుటుంబ సత్సంబంధాలను కోల్పోతామని తెలిపారు. సరి అయిన అవగాహన లేక మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న వారు ఎక్కువ మంది వున్నారని, ముందుగానే సరి అయిన అవగాహన పెంచుకొని జీవితాలను చక్క దిద్దికోవాలని, అన్నారు ఈ అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు,

అనంతరం నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఈ మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన బాలలను మరియు యువత ను డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చు అని ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడు లో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసింది అని ఈ లాంటి సమస్యల తో ఉన్నవిద్యార్థులకు మరియు యువతకు నూజివీడు మండలం పొలసానపల్లి లో ఏర్పాటు చేసిన " బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని" ఉచితంగా సంప్రదించవచ్చు అని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు అనంతరం పాఠశాల ఇంచార్జి P. మాధురి మరియు టీచర్ గోపి మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల వలన ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నవజీవన్ బాల భవన్ వారికీ కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## నెయ్యి సేకరణలో 2020లో నిబంధనలు మార్పు

### కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పిఎస్‌లో కేసు

### అసెంబ్లీలో కల్తీ లడ్డూ కేసు వివరాలు వెల్లడించిన ఆనం

అమరావతి,ఫిబ్రవరి24 : తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై తొలుత తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనంతరం సీనియర్ అధికారులతో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటైందని చెప్పారు. ఆ తర్వాత సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సిట్‌ను పునర్ వ్యవస్థీకరించినట్లు వివరించారు. తిరుమల లడ్డూ కల్తీ అంశంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో మంత్రి మాట్లాడారు. 2014నుంచి ఈ-టెండర్ల ద్వారా అగ్‌మార్క్ స్పెషల్ ఆవు నెయ్యిని తితిదే సేకరిస్తోంది. కమిటీ సిఫార్సుల ఆధారంగా 2019లో టెండర్ నిబంధనలను బలోపేతం చేశారు. ఆ తర్వాత 2020లో సేకరణ నిబంధనలను మార్చారు. 5 నెలల వ్యవధిలోనే వాటిని సవరించినట్లు తేలింది. నిర్వహణ అనుభవాన్ని 3 ఏళ్ల నుంచి ఏడాదికి.. వార్షిక టర్నోవర్ అవసరాన్ని తగ్గించారు. ఆవు పాల కొవ్వు ఉత్పత్తి ప్రమాణాలను తగ్గించారు. తప్పనిసరి పాల సేకరణ నిబంధనను తొలగించారు. సమగ్ర అధ్యయనం, క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా సడలింపు చేశారు. అనుభవం లేని డెయిరీల ప్రవేశానికి ఇది దోహదపడినట్లు సిట్ గమనించింది. భోలేబాబా, వైష్ణవి సంస్థలతో పాటు ఇతర నిందితుల డెయిరీలు తక్కువ ధరను కోట్ చేయడం ప్రారంభించాయి. భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పేర్కొన్నప్పటికీ బిడ్డర్ల సంఖ్య గణనీయంగా పెరగలేదు. కొన్ని నిర్దిష్ట సరఫరా దారులకు మాత్రమే అసమానంగా ప్రయోజనం చేకూర్చినట్లు ఈ సడలింపు ద్వారా తెలుస్తోంది'అని ఆనం రామనారాయణరెడ్డి వివరించారు.

## పోలవరం ప్రాంతంలో మరోమారు పులికలకలం

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అటవీ అధికారులు

**రాజమండ్రి,ఫిబ్రవరి24 :** పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

# అధికారం అడ్డంపెట్టుకుని దోపిడీ

### నెయ్యి నిబంధనలు మార్చిందెవరు

### అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యే ధూళిపాళ్ల

అమరావతి,ఫిబ్రవరి24 : వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకుని సొంత కంపెనీలకు దోచిపెట్టారని తెదేపా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. తిరుమల నెయ్యి సేకరణకు సంబంధించిన కఠిన నిబంధనలను మార్చిందెవరని ఆయన ప్రశ్నించారు. రోజుకు 4లక్షల లీటర్ల సామర్థ్యం నిబంధనను తీసేశారని.. రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు తీసుకొచ్చారని చెప్పారు. డెయిరీ అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి తీసుకొచ్చారన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై శాసనసభలో నిర్వహించిన లఘు చర్చలో ధూళిపాళ్ల మాట్లాడారు. నిబంధనలు సడలింపు చేయడంతో తమకు కావాల్సిన ప్రైవేటు వ్యాపారులకు టెండర్లు ఇచ్చేందుకు పునాది పడింది. ఒక మహాపాపం, దోపిడీకి ఆనాడే తెరలేపారు. కల్తీ నెయ్యిని ఏటా సరఫరా చేశారు. నాటి ప్రభుత్వ పెద్దల భాగస్వామ్యం లేకపోతే తిరుమలలో ఐదేళ్లపాటు కల్తీ నెయ్యి సరఫరా సాగుతుందా? వైవీ సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా ఉన్నా ఎందుకు చర్యలు తీసుకోలేదు?' అని ఆయన ప్రశ్నించారు.

-------

# పదేళ్లుగా ఒకే వ్యక్తి పాల పంపిణీ

- 16న 110 కుటుంబాలకు పాల సరఫరా
- పాల కల్తీపై విచారణ సాగుతోంది
- ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్

అమరావతి,ఫిబ్రవరి24 : రాజమహేంద్రవరంలో కల్లోలం సృష్టించిన కిడ్నీ వ్యాధులు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటివరకు 16 మంది బాధితులను అధికారులు గుర్తించగా.. వారిలో ఐదుగురుబి మృతి చెందారు. ఈ వ్యవహారంపై ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్ మీడియా సమావేశం నిర్వహించారు. బాధితులు ఆ వ్యక్తి నుంచి పదేళ్లుగా పాలు పోయించుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల పాల రుచిలో తేడా వచ్చిందని, వాంతులు కావడంతో అస్వస్థతకు గురై వివిధ ఆస్పత్రుల్లో చేరినట్లు చెప్పారు. బాధితులు ఒకే ప్రాంతం నుంచి రావడంతో వైద్యులకు అనుమానం వచ్చింది. పాలు తాగడం వల్లే ఇలా జరిగిందని వారు అధికారులకు చెప్పారు. ఈ నెల 16న ఆ వ్యక్తి 110 కుటుంబాలకు పాలు పోశారు. 315 మంది నుంచి రక్త నమూనాలు సేకరించాం. కొన్ని పరీక్షలు చేయించాం. నివేదికలు రావాల్సి ఉందన్నారు. పోలీసు ఫోరెన్సిక్ బృందం కూడా నమూనాలు సేకరించింది. కూలెంట్ లీకేజీనే ప్రస్తుత పరిస్థితికి కారణమని ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. బాధితుల పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోంది. వారు కోలుకునేందుకు మెరుగైన ఔషధాలు ఇస్తున్నాం. ఆయా ప్రాంతాల్లో మరో నెలపాటు పరిస్థితులు పర్యవేక్షిస్తాం. పాల కల్తీ ఎలా జరిగిందనేది విచారణలో తేలుతుంది. కూలెంట్ ఉన్నచోటే ఏదైనా జరిగిందా? అని మాకు అనుమానం ఉందని వీరపాండియన్ వివరించారు. రాజమహేంద్రవరం కల్తీ పాల ఘటనలో విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న ఆరేళ్ల బాలుడు మృతి.. దీంతో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. మరో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# విజయవాడలో ఫుడ్‌సేఫ్టీ అధికారుల దాడి

- పలు బూతుల్లో పాల శాంపిల్స్ సేకరణ
- పాలలో కల్తీ చేస్తే మరణశిక్ష ఉంటుందని హెచ్చరిక

**విజయవాడ,ఫిబ్రవరి24 :** రాజమండ్రి ఘటనతో విజయవాడలోని పాల బూత్ ల్లో ఫుడ్ సేఫ్టీ, పశు సంవర్ధక అధికారుల తనిఖీలు చేపట్టారు. శాంపిల్స్ సేకరించారు. ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ, పశుసంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ.. విజయవాడలోని ఆరు పాల బూత్ లపై తనిఖీలు చేశాం.. ఆరు పాల బూత్ ల నుండి పాల శాంపిల్స్ సేకరించాము.. లేబొరేటరీ నుంచి మూడు రోజుల్లో రిజల్ట్స్ వస్తాయి.. పాలు కల్తీ చేసినట్టు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ కానీ, అల్యూమినియం డబ్బాలలో కానీ పాలను నిల్వ చేయవద్దు.. కేవలం స్టెయి÷-లనెస్ స్టీల్ క్యాన్లలో మాత్రమే పాలను నిల్వ చేయాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, కలెక్టర్ ఆదేశాలతో దాడులు నిర్వహిస్తున్నామని అధికారులు వెల్లడించారు. నిరంతరం దాడులు చేస్తాం.. సుప్రీంకోర్టు డైరెక్షన్స్ ప్రకారం పాలలో కల్తీ చేస్తే మరణశిక్ష కూడా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. పాల కల్తీ మామూలు నేరం కాదు, మర్డర్ చేసిన నిరం కంటే పెద్ద నేరంగా పరిగణించబడుతుంది అన్నారు. కృష్ణలంక సెంటర్, వన్ టైమ్స్, పంట కాలవ రోడ్డు, కరెన్సీ నగర్, ప్రసాదం పాడు ప్రాంతాలలో లూజ్ మిల్క్ అమ్మే వారిపై దాడులు నిర్వహించామన్నారు.ఇక, పాలు చాలా చిక్కగా ఉండటానికి పిండి పదార్థాలు కలుపుతున్నారని ఫుడ్ సేఫ్టీ అధికారులుతెలిపారు. పిండి పదార్థాలు కలిపారని అనుమానం వస్తే పాలలో అయోడిన్ వేస్తే పాలు మొత్తం కూడా నీలి రంగులోకి మారుతాయని పేర్కొన్నారు. పాలు చేతుల మధ్య నలిపితే ఉంటే పిండి బయటపడే అవకాశం ఉంటుంది.. పాలు చిక్కదనం, వెన్నెశాతం అధికంగా చూపించడం కోసం వెజిటేబుల్ ఆయిల్స్ కూడా కలుపుతారు.. వెజిటేబుల్స్ ఆయిల్ కలిపితే పాలు చాలా జిడ్డుగా ఉండే అవకాశం ఉంది.. పాలు టెస్ట్ చేసినప్పుడు ఏదైనా చేదుగా అనిపిస్తే ఖచ్చితంగా దాంట్లో పిండి పదార్థులు కలిసి ఉన్నట్లుగా భావించాలని వెల్లడించారు.

# మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గుదల

- 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయి
- ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదు
- మండలిలో చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత వెల్లడి



అమరావతి,ఫిబ్రవరి24 : కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మహిళలపై నేరాలు 4.4 శాతం తగ్గాయని, ఎవరైనా సరే ఆడబిడ్డల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడారు. సీఎం చంద్రబాబు తీసుకున్న చర్యల వల్లే 20 నెలల్లో రాష్ట్రంలో నేరాలు 6.6 శాతం తగ్గాయని, పోక్సో కేసులు 8 శాతం, మహిళలపై హత్యలు 45శాతం, సామూహిక అత్యాచారాలు 64 శాతం తగ్గాయని తెలిపారు. గతంలో కేసులు నమోదు కాలేదని, కానీ తాము ప్రతి కేసును నమోదు చేయడంతో నేరాల సంఖ్య తెలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలు లేవు కాబట్టే పెట్టుబడులు, పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని, బయటకు వచ్చిన మహిళ తిరిగి ఇంటికి వెళ్తుందో లేదో తెలియని దుస్థితి ఉండేదని అనిత విమర్శించారు. గత ప్రభుత్వం ఎ÷-లాన్ ఆఫ్ ఆక్షన్ ఇవ్వకపోవడం వల్ల రూ. 180 కోట్ల కేంద్ర నిధులు కోల్పోయామని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా లక్ష సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల టీడీపీ ఎమ్మెల్యే ఇంట్లో దొంగతనం కేసులో వైసీపీ గ్రామ సర్పంచ్ అరెస్టయ్యారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాల కోసం వాడకోవడం లేదని, అందువల్లే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 25 శాతం తగ్గాయని అనిత పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నివారణకు ప్రత్యేక కార్యక్రమం అమలు చేస్తున్నామని, ఇప్పటివరకు 96,940 కేజీల గంజాయి సీజ్ చేశామని తెలిపారు. అమరావతిలో ఫోరెన్సిక్ ల్యాబోలేటరీ భవన నిర్మాణాన్ని జగన్ ఆపేశారని, తాము ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రప్పా.. రప్పా.. నరుకుతాం' అని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తూ రెచ్చగొట్టేలా మాట్లాడితే కేసు ÷ల్ చేశామని, వైసీపీ కార్యకర్తలు అసభ్యంగా మాట్లాడితే దాన్ని జగన్ సమర్థించడం దారుణమని అన్నారు. గీత దాటి రెచ్చ గొడుతూ మాట్లాడినా చూస్తూ ఊరుకునేందుకు ఇక్కడ సీఎంగా ఉన్నది జగన్ కాదని, చంద్రబాబు అని అనిత పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు చేసిన ఆరాచకాల ఫలితంగానే వారు 151 నుంచి 11 సీట్లకు దిగజారారని విమర్శించారు.

---------

# పులివెందులకు చేరుకున్న జగన్

**ఘనంగా స్వాగతించిన పార్టీ నేతలు**





పులివెందుల,ఫిబ్రవరి24 : మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల చేరుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం, జగన్ పులివెందులకు బయల్దేరి వెళ్లారు. ఆయన ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని సమస్యలు తెలుసుకోనున్నారు. పులివెందులలోని భాకరావిపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు పులివెందుల నివాసం నుంచి బయలుదేరి వేంపల్లి మండలం నందిపల్లి చేరుకుంటారు. అక్కడ వెలసిన నూతన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా జరిగే ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. మధ్యావిహ్నం పులివెందుల చేరుకుని భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. రాత్రికి అక్కడి నివాసంలో బస చేస్తారు.

# కల్తీ నెయ్యిపై తలోమాట

**హెరిటేజ్ వ్యవహారంపై ఎందుకీ దాపరకిం**

**లోకేశ్ తీరుపై మండిపడ్డ బొత్స**

**అమరావతి,ఫిబ్రవరి24 :** నారా లోకేష్ వ్యాఖ్యలపై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ కౌంటర్ ఇచ్చారు. వెయ్యిలోపు కిలో నెయ్యి దొరికితే కల్తీ అని లోకేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'హెరిటేజ్ 750 ఎంఎల్ నెయ్యి రిలయన్స్‌లో 456కి దొరుకుతుంది. హెరిటేజ్‌లో లీటర్ ఆవు నెయ్యి 608 రూపాయలకు దొరుకుతుంది. మరి మీరు అమ్మేది కల్తీనా?' అంటూ బొత్స ప్రశ్నించారు. హెరిటేజ్ వెబ్‌సైట్‌ని ఎందుకు మార్చారో లోకేష్ చెప్పాలన్నారు. మొదట ఇందాపూర్‌ని మ్యాన్‌ఫాక్చర్ అని చెప్పారు. తర్వాత కో మ్యాన్‌ఫ్యాక్చర్ అని ఎందుకు మర్చారు అంటూ బొత్స నిలదీశారు. శాసన మండలిలో టీడీపీ ఎమ్మెల్సీకి బొత్స స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మండలిలో శాంతి భద్రతల అంశం చర్చలో సంబంధం లేని అంశాలను టీడీపీ ప్రస్తావించింది. 'వైఎస్సార్ తండ్రిని ఎవరు చంపారు?. తన తండ్రిని చంపిన వారిపై వైఎస్సార్ కక్ష తీర్చుకుని ఉంటే ఈ రోజు ఇలా మాట్లాడి ఉండేవారా?. సభకు సంబంధం లేని అంశాలను ప్రస్తావించడం సరికాదని బొత్స మండిపడ్డారు.

# కస్తూర్బా పాఠశాలల సమస్యలపై తక్షణ స్పందన

**మంత్రి లోకేశ్‌ను అభినందించిన హైకోర్టు**

అమరావతి,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలను పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. విద్యార్థుల భద్రత, సంక్షేమంపై మంత్రి చూపిన చొరవను కోర్టు అభినందించింది. అయితే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# కన్నతల్లి కరకశత్వం

**రెండునెలల చిన్నారి కిరాతక హత్య**

**కట్టెల పొయ్యిలో వేసి హతం**

హైదరాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని క్టటెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిహార్ కు చెందిన కుటుంబం బౌరంపేట్‌లోని ఓ కన్‌స్టక్షన్ సైట్ వద్ద పని చేస్తున్నట్లు సమాచారం.నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వివరాలు సేకరించారు.

# ఇంటర్, టెన్త్ విద్యార్థులకు ఆర్టీసీ సేవలు

**హాల్‌టిక్కెట్ చూపిస్తే కోరిన చోట స్టాప్**

హైదరాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): పరీక్షలు జరిగే రోజుల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. పదో తరగతి, ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు చూపిస్తే కోరిన చోట బస్సు ఆపేలా వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు, మార్చి 14వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు జరగనుండటంతో.. పరీక్షల సమయంలో అదనంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నట్టు ఆర్టీసీ అధికారులు వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు వెళ్లే విద్యార్థులకు బస్సుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో స్టాప్ లేకున్నా.. కోరిన చోట బస్సులు ఆపి విద్యార్థులను దింపేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

## బహదూర్ పుర మండల జోన్ ఉప విద్యాశాఖాధికారికి సన్మానం



హైదరాబాద్ జిల్లా బహదూర్ పుర మండల విద్యాశాఖాధికారిగా శ్రీమతి సుకన్య ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి.ఆర్.టి.ఎఫ్ ) హైదరాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్.శ్రీవాటి శ్రీనాథ్, డాక్టర్.ఎస్.విజయ భాస్కర్ కార్యాలయంలో కలిసి పూలగుత్తి, శాలువా తో సన్మానించి టి.ఆర్.టి.ఎఫ్ డైరీని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు సునంద, మీనా,టి.జె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## సారధి చొరవతో ఈదర రోడ్లకు మహర్దశ



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఫిబ్రవరి 24 చట్టం ప్రతినిధి :** అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ రోడ్ల విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టింది. గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చొరవతో ఈదర గ్రామ రోడ్లకు మహర్దశ పట్టింది .ఈదర సర్పంచ్ మందపాటి ఏసుపాదం చేసిన అభ్యర్థన మేరకు ఈదర గ్రామ ప్రధాన రహదారిని అభివృద్ధి పరుస్తున్నారు.ఈదర గ్రామంలో ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గం గత కొన్ని సంవత్సరాలుగా పూర్తిగా పాడైపోవటంతో ప్రజలకు రాకపోకలు తీవ్రంగా ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యను మన గ్రామ సర్పంచ్ దొండపాటి యేసుపాదం గారు రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారి దృష్టి కి తీసుకువెళ్లి రూ.1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేయించి రహదారి నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది . ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతూ తుదిదశకు చేరుకున్నాయి. త్వరలోనే ఈ రహదారి పూర్తై గ్రామ ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి రానున్నాయి. మన గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏలూరు పార్లమెంట్ ఆర్గానేజింగ్ సెక్రటరీ ఈదర గ్రామ సర్పంచ్ దొండపాటి యేసుపాదం గారికి మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారికి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్

- రాజ్యాధికారంతోనే యాదవుల సమస్యలకు పరిష్కారం
- ఈనెల 28న దక్షిణ భారత యాదవ ప్లీనరీ



**ఎండపల్లి,ఫిబ్రవరి 24 చట్టం :** రాజ్యాధికారంతోనే యాదవ సామాజిక వర్గ బీసీ కులాల సమస్యలు పరిష్కారం అవుతాయని, రాజ్యాధికారం దిశగా యాదవులు, బీసీలంతా పయనించాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి బైకని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని వెల్లడించారు. ఈనెల 28న హైదరాబాద్‌లోని తెలుగు విశ్వ విద్యాలయంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్న దక్షిణ భారత యాదవ ప్లీనరీని యాదవులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో సుమారు 18 శాతం జనాభా కలిగిన యాదవులకు జనాభా దామాషా ప్రకారం గా మంత్రి పదవి ఇవ్వాలని, చట్టసభల్లో యాదవులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రత్యేక యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5 వేల పింఛన్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయ చైతన్యం, విద్య , సామాజిక ఐక్యతతోనే ఆత్మగౌరవం నిలుస్తుందని, ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని, ఈ విషయాలపై యాదవులకు అవగాహన కల్పించేందుకే దక్షిణ భారత యాదవ ప్లీనరీ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.

## హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

**16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్**

హైదరాబాద్,ఫిబ్రవరి24 :'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

## ఇవే కదా నేటి మానవుని నిజ స్వరూపాలు...!



మారదు మారదు ఈలోకం
మారినట్టే నటిస్తుంది పాడు లోకం
మారదు మారదు ఈ మాయలోకం

మతాల మీద నడుస్తూ
మానవత విలువలు మీద
నిలబడి నటిస్తుంది మానవత్వం

కులాల కంపు మీద
కుహనా లౌకిక వాదుల మధ్య
రాగాలు తీస్తుంది కులతత్వం

బడిలో నైనా, గుడిలోనైనా
హృదయాంతరాల్లలో నిగూఢమై
రాజ్యమేలుతోంది మా"నవ" కులం

సమానత్వం రైలు పట్టాలు వలె
జంక్షన్ లో కలుస్తున్నట్లు నటిస్తూ
సమానత్వం అపహాస్యం పాలవుతుంది

మెర్క్యూరీ నవ్వులు నింపుకొని
పెదాలపై విషాన్ని పూసుకొని
విద్వేషాన్ని చిందిస్తున్న వారెందరో...

మేధావులమని, అన్ని రంగాల్లో
ఆరితేరిన వారిమని ఆరంభ శూరత్వం
చూపే అపరకాళికలు, నరకాసులు
ఎందరెందరో...

మత అహంకారము, కుల అహంకారము
దురహంకారమై, దుర్వినీత లోకంలో
దూర్త లక్షణాలను అణువణువునా
రంగరించుకొని

రంగుల పల్లకిలో ఊరేగుతూ
రంగుల రాట్నం లో తిరుగుతూ
అణువణువునా పునికిపుచ్చుకున్న

మేక వన్నె పులులు
రంగుల మార్చే ఊసరవెల్లులు
ఈలోకంలో ఎందరెందరో...

మత దురాభిమానం తో మమతలు
కుల దురహంకారం తో కలతలు
ఇవే కదా నేటి మానవుని నిజ
స్వరూపాలు...!

రచన:- వేనాప
జి.ప.ఉ.పా.గుడిబండ
కోదాడ 98484 32533.

## హృదయ రాగ బంధం



లలిత గీతం 5

పల్లవి:

అలల కడలి మనసిదే
తలపులవియె చేయులే
మతిని గల్గు మనుజునిలో
మలుపులవియె సాగులే

1వ చరణం
కాలవాహిని ముంగిటిలో
కలకాలము నిలువగా
తపనపడు ధర్మమే
నిన్ను ఆశ్రయించెలే

2వ చరణం
కొంచెమించుమించుగా
శ్రేయ మదియె చేరెలే
జీవకోటి సమతకై
హృదయ రాగ మైనదే

3వ చరణం
సృష్టిలోని శక్తులన్ని
బుద్ధి నొసగు తావులే
సమయ నియతి నెరిగితే
విజయగీతి విరియులే

4వ చరణం
మనుజ కోటి నిలిచెలే
జీవులందు విజేతగా
మధురమైన భావనలే
రాగబంధ గంధములై

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య టెక్కలి)
శ్రీకాకుళం జిల్లా

## భోగభాగ్యాలుఆస్తి అంతస్తులు త్యాగం!భక్తపోతన శ్రీనాథుడు!



లౌకికానికి, పారమార్థానికి డబ్బు,సంపద,దర్ప, మరి భక్తి త్యాగాల, నడుమ సంఘర్షణ!

పలికెడిది భాగవతము!
అట పలికించెడివాడు రామభద్రుశీడు!
అటనేపలికినభవహరమగున్
అట పలికెద వేరొండుగాథ పలుకగనేల!

బమ్మెర పోతనామాత్యుడు మహా రామ భక్తుడు సరస్వతీ దేవి సాక్షాత్కారం పొందినకవి
తన సమకాలీనులైన శ్రీనాథు డు వంటి లౌకిక కవులు తమ రచనలను రాజు లకశీకితం చేసి,ధనకనకవస్తువాహనము లు,అగ్రహార,స్వర్ణలంకరణ,సింహాలలాట,గం డపెండేర,గజారోహణ మెప్పు పొంది భోగ భాగ్యాలలో తుల తూగుతూ గర్వపడి తెగ నిరసించేవారు!

అధిక సంతానము కడును నిరుపేద దుర్భర దరిద్రము అనుభవిస్తూ పొట్టకూటికై తన
భక్తిరస పూర్వక పార మార్థిక కృతి మహాభాగవతం
రాజు తనకశీకితమిమ్మనిప్రలో భ పెట్టినా,బాధ పెట్టినా,చెక్కు చెదరని వాణి ప్రియ పారమా ర్థత గల ఘన రామ భక్తుడు!

లౌకిక సుఖం కోసం దుర్భర దరిద్రాన్ని అనుభవించలేక లోకానికశీదవలసినమహత్తర భాగవతం రాజప్రసారంలోనే ఉండిపోతుందన్న భయంతో స్వప్నంలో సరస్వతిదేవి సాక్షా త్కరించి,అమ్మవద్దని కంటత డి పెట్ట, ఓదార్చి ప్రతిజ్ఞ చేసే!

కాటుక కంటి నీరుచనుకట్టుపై బడ నేల యేడ్చేదోకైటబమర్థ నుని దైత్యుని గాదిలి కోడల!యో మదంబ! యోహాటక గర్భురాణి! నిను నాకటికిం గొనిపోయి! యల కర్ణాటక కరాట,కీచకుల కమ్మ! త్రిశుద్ధిగ నమ్ము భారతీ!
శీలేన శోభితే భక్తి విద్య


డాక్టర్ ప్రాత రాజశేఖర్ ప్రభుత్వ విశ్రాంత గురుకుల ఉపాధ్యాయులు,
చోడవరం.

## గెలుపు చుక్కాని



కఠినశిలనైనా శిల్పంగా మలిచేవాడు
సదాచారాలను బోధించేవాడు
అజ్ఞాన తిమిరాన్ని పారదోలేవాడు
విజ్ఞానపు విత్తనాలను మస్తిష్కంలో నాటేవాడు
మానవతా విలువలను నేర్పించేవాడు
తనను మించి శిష్యుడు ఎదిగితే ఆనందించేవాడు
పరవశ నదిలా పొంగిపోయేవాడు
నిత్య నూతన ఒరవడిని ప్రవేశపెట్టేవాడు
తీరాన్ని చేర్చే చుక్కానై వెన్నంటి ఉండేవాడు
విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే శ్రామికుడు
గురువే బ్రహ్మ విష్ణు మహేశ్వరుడై దీవించేవాడు
జగతిని సన్మార్గంలో నడిపించే దేవుడు
గెలుపు దారిలో పయనం చేయించేవాడు
గగనమంత ఎత్తుకు ఎదిగించి మురిసి పోయేవాడు
అమ్మానాన్న తర్వాత మనల్ని క్రమశిక్షణలో పెట్టేవాడు ఆచార్యుడు
జీవితాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే గురువర్యుడు

పేరు:- రవీంద్రబాబు అరవా
ఊరు:- హైదరాబాద్



## మానవత్వమా నీవెక్కడ..!




ఓ మానవత్వమా నీవెక్కడ
మాటలకే పరిమితం అయ్యావా
అవకాశం కోసం వేచి చూస్తున్నావా
అహంకారం కాళ్ల క్రింద నలుగుతున్నావా
అమాయకంగా నటిస్తున్నావా.!
ఎక్కడ వెతకాలి నిన్ను
ఎలా వెతకాలి నిన్ను
ఏమని పిలవాలి నిన్ను
ఎలా అర్థం చేసుకోవాలి నిన్ను.
కులం పేరున వివక్షత చూపుతుంటే
భౌతిక దాడులు చేస్తుంటే
కనికరించమని ప్రాధేయ పడుతూ
వదిలి పెట్టమని బ్రతిమిలాడుతుంటే
జాలి చూపకుండా
పసికందును కాలితో తొక్కి చంపితే
ఎక్కడున్నావు నీవు
ఏమి చేస్తున్నావు నీవు.
మాటల పదాలలో దాగావా
చీకటి గదులలో చిక్కావా
భయపడి దాకున్నావా
నాకెందుకని ఊరుకున్నావా.!
మనిషి మనిషిని గౌరవించక
పెత్తనం ముసుగులో
దైవం సన్నిధిలో
దోపిడీ చేస్తుంటే
మూర్ఖత్వం ప్రదర్శిస్తుంటే
దౌర్జన్యం చేస్తుంటే
అడ్డుకోకుండా చూస్తూ ఉన్నావా
అన్యాయానికే మద్దత్తు ఇచ్చావా
అయ్యే!
హృదయం లేని సమాజమా
ఇంకెన్నేళ్ళు ఈ వివక్ష
ఎందుకు ఈ శిక్ష.!

డా. యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.

## అభినవ శ్రీకృష్ణదేవరాయలు శ్రీ చైతన్య రాజు

(నూతన సాహిత్య ప్రక్రియ చామంతి పువ్వులు)
1. తెలుగు భాషకు
అక్షరాల ఆరా ధకుడు/
తెలుగు సంస్కృతికి సంరక్షకుడు/
తెలుగు తల్లి ముద్దుబిడ్డ చైతన్య రాజు/
2. ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహకుడిగా/
ప్రపంచ వేదికపై తెలుగు జండా శక్తివంతంగా ఎగరేసిన/
తెలుగు వీరుడు ధీరుడు చైతన్య రాజు/



3. తెలుగు వైభవం పలికే నామం/
భాషాభిమానం పరిమళాలహృదయం గల మహోన్నతు డు/
చైతన్య రాజు పేరు చిరస్థాయిగా నిలిచేనూ తెలుగు వెలుగుల గానమై/
4. ప్రపంచ తెలుగు మహాసభల వేడుకల్లో/
తెలుగు తేజం వెలిగింది పున్నమి వెలుగులై/
తెలుగు వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన
తెలుగు ప్రజల హృదయాలలో చెరిగిపోనిస్థానం సంపాదించిన తెలుగు తల్లి ముద్దుబిడ్డ చైతన్య రాజు/
5. తెలుగు తల్లి కీ తేజం నింపిన తేజవంతుడు/
చిరునవ్వు తో అక్షరాలకు ఆభరణం వేసిన ఆరాధకుడు/
తెలుగు ముద్దుబిడ్డ చైతన్య రాజు/
6. సాహిత్యానికి సింహాసనం వేసి/
సాంస్కృతికి శోభను నింపి/
తెలుగు భాషకు రారాజు సేవలు చిరకాలం చరిత్రలో నిలిచాను/
7. యువతలో విద్యార్థుల్లో తెలుగు పట్ల
చైతన్యాన్ని కలిగిస్తూ/
దేశ విదేశాల్లో తెలుగు వేత్తలను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే/
రెండు ప్రపంచ తెలుగు మహాసభలు తెలుగు భాషా వైభవాన్ని ప్రపంచ వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఘనత ఆయనది/
మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు అమలాపురంలో నిర్వహిస్తున్న సవ్యసాచి, ఆరోగ్య ప్రదాత తెలుగు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు అహరహం శ్రమిస్తున్న కార్యదీక్షా దక్షుడు మన చైతన్య రాజు/

(డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణంలో కిమ్స్ వైద్య కళాశాల గోదావరి యూనివర్సిటీ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆ సంస్థ ఫౌండర్ కె వి వి సత్యనారాయణ రాజు ( చైతన్య రాజు ) 2026 ఫిబ్రవరి 28, మార్చి ఒకటి తేదీలు రెండు రోజులు పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు విజయంతం కావాలని చైతన్య రాజును హృదయపూర్వకంగా తెలుగువారి అందరి తరపున అభినందిస్తూ రచించిన కవిత)

నడక కవి, అక్షర ప్రవీణ
నల్లా నరసింహమూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
కురసాల వారి వీధి అమలాపురం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501



## ఇద్దరు భార్యల ముద్దుల మొగుడు

(భార్యలు కాదు బ్రహ్మరాక్షసులు)
(మినీహాస్య కవిత)




అనగనగా
ఒక ఊరిలో
ఇద్దరు భార్యల
ముద్దుల మొగుడట
ఆ అదృష్టవంతుడి
పేరు ఆనందరావట
రెండు పడక గదులట
రోజూ పండుగేనట...

ఒకరోజు దీపావళి
మరునాడు మహాశివరాత్రి
ఉదయం ఉగాది
సాయంకాలం సంక్రాంతిఅట
పగలు రాత్రి పరవశమేనట
గదుల నిండా సుగంధ పరిమళాలేనట
పకపకమంటూ నవ్వులు పువ్వులేనట

సోగ్గాడిలా
పూల రంగడిలా
దసరా బుల్లోడిలా
అందాల రాముడిలా
ఊరంతా అసూయపడేలా
ఊరేగుతున్నాడట
అదృష్టలక్ష్మి తంతే ఆనందరావు
ఇద్దరు భార్యల బుట్టలో పడ్డాడట

కానీ విధి వక్రించి...
జాతకాలు తారుమారై..
పెళ్లి పెటాకులై
ఇద్దరు భార్యలు
బద్ధ శత్రువులైపోయారట
తాను తిండి
తిన్నా తినకపోయినా
పస్తులున్నా పట్టించుకోరట

పర్సులో డబ్బులుంటే పండగట
లేకుంటే పగలురాత్రి చెక్కభజనేనట.

భార్యలిద్దరు కోరిన పట్టుచీరలు
ఖరీదైన బంగారు ఆభరణాలు
కొన్నా కొనకపోయినా
ఇల్లు యుద్ధభూమేనట
అవి పడక గదులు కాదట
భీకర రణ క్షేత్రాలట...

కష్టాలను కలిసి
పంచుకుంటారని
ఇష్టపడి మూడుముళ్ళేస్తే
కొంప కొల్లేరయిందట...రోజు
బ్రతుకు దినదిన గండమేనట

అవి పడక గదులు కావట
బుసలుకొట్టే విషనాగుల పుట్టలట

చిన్న గొడవ
చిలికి చిలికి గాలివానైతే
ఒకరైనా కాపాడుతారని ఆశిస్తే
ఇద్దరు ఏకమై మద్దెల వాయిస్తారట

పగలు ఒకరు కొడితే
రాత్రి మరొకరు కొడుతున్నారట
ఒకరు గట్టిగా పట్టుకుంటే
మరొకరు వాతలు పెడుతున్నారట

తిట్టినా కొట్టినా వాతలు పెట్టినా ఎవరికీ చెప్పరాదట...చెబితే ఆయాసం వచ్చేవరకు కాదట తిన్నది అరిగే వరకు పోటీపడి మరీ పిచ్చికొట్టుడు కొడతారట

కడుపు నిండా తిండి లేదట
కంటి నిండా నిద్ర లేదట...కాసింతైనా
కనికరం జాలి లేకుండా కర్రలతో చీపుర్లతో
గొడ్డును బాదినట్టు చావగొడుతున్నారట
వారు భార్యలే కాదట బ్రహ్మరాక్షసులట

ఆనందరావుకు ఆనందం కరువైందట
పాపం ఇక ఏడ్చే ఓపిక లేదట...ఎవరికి
చెప్పుకోవాలో అర్థం కావడం లేదట...
ఇట్టి బ్రహ్మరాక్షసులైన భార్యలతో బ్రతికే
కంటే బ్రహ్మచారిగా ఉండటమే మేలట...

రచన:
కవిరత్న
సాహిత్య ధీర
సహస్ర కవి భూషణ్
పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్ హైదరాబాద్




## నేదునూరి మాట

జాతిని మేల్కొల్పిన శక్తి
వందేమాతర గీతం

(వందే మాతర గీతం150 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా)

వందేమాతర గీతం
స్వతంత్ర ఉద్యమానికి
జవజీవాలు అందించి
సాంస్కృతిక జాతీయవాద
ప్రకటనగా నిలిచింది

బెంగాల్లో నుంచి విప్లవమై
కాలిఫోర్నియాకు చేరింది
వందేమాతరం బీజాక్షరాల
శక్తితో పుట్టిన సింధూరం
బానిస సంకెళ్లు తెంచిన
నాదం వందేమాతరం

జాతిని ఏకం చేసిన అక్షరాయుధం
కోట్లాది గొంతుకల దేశభక్తి గీతం
కులం మతం ప్రాంతం తేడా
ఎరుగని ఐక్యతా సూత్రం

స్వరాజ్య పోరాటంలో చైతన్య
దీప్తియై నిలిచిన గీతం
త్యాగధనుల గుండెల్లో ధైర్యమై
నిలిచి దేశభక్తి ప్రకటనకు
వందేమాతరం ప్రతిబింబమై
చరిత్రలో చిరస్మరణీయమైంధి

నేటికీ సమాజానికి చైతన్య
గీతమై వెలుగుతోంది
వందేమాతరం కేవలం గీతం కాదు
అది భారతీయుడి ఆత్మగౌరవం

తరతరాలకు స్ఫూర్తినిచ్చే కరదీపిక
నరనరాన ప్రవహించే దేశభక్తి సెగ
నిద్రాణమైన ఆత్మలను తట్టి
లేపిన చైతన్య శక్తి
వందేమాతరం కేవలం నినాదం
కాదుయువత వెన్నుముఖలో
విద్యుత్ ప్రవాహం

నాడు పరాయి గుండెల్లో
వణుకు పుట్టించిన గీతం
నేడు సోమరితనంపై సమర
శంఖమై నిలిచింది
నీ డిగ్రీ నీ పట్టా నీఆస్తులు
సంపద మాత్రమే కాదు
నీగుర్తింపు
దేశం కోసం నువ్వు చేసే
త్యాగమే అసలు గుర్తింపు

కులం కుళ్ళిన ఆలోచనలను
కాల్చి బూడిద చేద్దాం
మతం మత్తును వదిలి
మాతృభూమి కోసం
నవ భారత నిర్మాణానికి
నడుం బిగిద్దాం

దేశ ప్రగతి పురోగతి కోసం
ముందడుగేసే యువత కంఠంలో
వందేమాతరమని గర్జించాలి
వందేమాతరం మనలో దాగి
ఉన్న దేశాభిమానాన్ని రగిలించే
అగ్నికీల

వందే మాతర గీతం
జాతి ఉజ్వల భవిష్యత్తుకు
మంత్ర దీపం కావాలి
విజ్ఞాన వికాసం ప్రగతి
పురోగతితో 2047 వికసిత్
భారత్ లక్ష్యసాధనకు
వందేమాతర గీతం స్ఫూర్తి
గీతమై నిలువాలి
భారతీయుల స్వేచ్ఛా గీతం
సంస్కృతి నాగరికత జాతీయ
భావాల పరిరక్షణ భావానికి
వందేమాతరం ఉద్దీపన గీతమై నిలువాలి.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం
తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
కరీంనగర్
9440245771






# జోరు మీదున్న కిరణ్ అబ్బవరం



టాలీవుడ్‌లో సక్సెస్ ఒక్కటి పడితే హీరోల మార్కెట్ విలువ ఎలా పెరుగుతుందో మరోసారి చర్చకు దారితీసింది. యువ హీరో కిరణ్ అబ్బవరం. వరుసగా మంచి విజయాలు అందుకుంటూ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీలో ఫుల్ క్రేజ్‌ను ఆస్వాదిస్తున్నారని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల వచ్చిన 'క', 'కె ర్యాంప్' సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి ఫలితాలు సాధించడంతో కిరణ్ అబ్బవరం మార్కెట్ గణనీయంగా పెరిగిందని సమాచారం. కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే కథలు, అందులో కామెడీ?ఎమోషన్?సెంటిమెంట్ మేళవింపుతో ఆయన ఎంచుకునే స్క్రిప్ట్స్ నిర్మాతలకు నమ్మకం కలిగిస్తున్నాయంటున్నారు. కిరణ్‌తో సినిమా చేస్తే మినిమమ్ గ్యారెంటీ' అన్న భావన కొందరు నిర్మాతల్లో ఏర్పడిందని ఇండస్ట్రీ టాక్. దీంతో ఆయనకు భారీ ఆఫర్లు వస్తున్నాయని ప్రచారం. తాజా సమాచారం ప్రకారం, కిరణ్ అబ్బవరం ప్రస్తుతం ఒక్కో సినిమాకు దాదాపు రూ.12 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటున్నారట. ఇటీవల ఓ ప్రముఖ నిర్మాణ సంస్థతో కుదిరిన ఒప్పందంలో కూడా ఇదే స్థాయిలో పారితోషికం తీసుకున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. 'కె ర్యాంప్' తర్వాత కిరణ్ అబ్బవరం మరో రిఫ్రెషింగ్ లవ్ స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ప్రస్తుతం ఆయన 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలో 'మ్యాడ్' ఫేమ్ శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తుండగా, సంగీతాన్ని మణిశర్మ అందిస్తున్నారు. కథను 'బేబీ' ఫేమ్ సాయి రాజేష్ అందిస్తున్నారు. నిర్మాత ÷ూఐఔతో కలిసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోంది. చెన్నై నేపథ్యంగా సాగే ఈ లవ్ స్టోరీలో ఫస్ట్ లవ్, రిలేషన్‌షిప్స్‌లోని కొత్త కోణాన్ని చూపించనున్నట్లు విడుదలైన గ్లింప్స్ సూచిస్తోంది. యంగ్ హీరోల్లో కిరణ్ అబ్బవరం, సరైన కథల ఎంపికతో ముందుకెళ్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రెమ్యునరేషన్ పెంపుపై వస్తున్న వార్తలు నిజమైతే, ఇది ఆయన కెరీర్‌లో మరో మైలురాయిగా మారే అవకాశం ఉంది. మొత్తానికి, వరుస విజయాల జోరుతో కిరణ్ అబ్బవరం టాలీవుడ్‌లో తన మార్కెట్ విలువను మరింత స్టాం÷-రగ్ చేసుకుంటున్నాడని చెప్పవచ్చు.


# కల్కి-2 షూటింగ్‌లో బచ్చన్, కమల్

పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 -2' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుంది. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో భారీ విజయాన్ని అందుకున్న 'కల్కి 2898 ంఆ' సీక్వెల్ షూటింగ్ శరవేగంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్, విశ్వనటుడు కమల్ హాసన్ సెట్స్‌లో కలుసుకున్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారాయి. హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో 'కల్కి 2' షూటింగ్ మొదలైనట్లు తెలుస్తుండగా.. ఈ షెడ్యూల్‌లో అమితాబ్ బచ్చన్ (అశ్వత్థామ), కమల్ హాసన్ (సుప్రీమ్ యాస్కిన్) మధ్య కీలక సన్నివేశాలను దర్శకుడు నాగ అశ్విన్ చిత్రీకరిస్తున్నారు. అమితాబ్ బచ్చన్ తన బ్లాగ్ ద్వారా ఈ ఫోటోలను షేర్ చేస్తూ.. 'దాదాపు 40 ఏళ్ల తర్వాత మళ్ళీ కమల్ హాసన్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభ్ూతినిస్తోంది. చివరిసారిగా మేమిద్దరం 1985లో 'గిరఫ్తార్' సినిమాలో కలిసి నటించాం' అని రాసుకొచ్చారు. ఇక



అమితాబ్ షేర్ చేసిన ఫోటోలలో ఇద్దరు స్టార్స్ ఆత్మీయంగా కౌగిలించుకోవడం, సరదాగా ముచ్చటించుకోవడం కనిపిస్తోంది. ఇందులో బిగ్ బీ తన అశ్వత్థామ గెటప్‌లో కనిపించబోతున్నాడు.

-----------



# బాలయ్య, పూరి కాంబినేషన్

## మూవీ చేస్తున్నారంటూ టాలీవుడ్ టాక్



టాలీవుడ్‌లో మాస్ ఇమేజ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నందమూరి బాలకృష్ణ, డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తో మరోసారి చేతులు కలపబోతున్నారనే వార్తలు ఫిలిం నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న ప్రచారం ఆసక్తి రేకెత్తిస్తోంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన పైసా వసూల్ బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకున్నప్పటికీ, బాలయ్యను స్టైలిష్ మరియు డిఫరెంట్ అవతార్‌లో చూపించడంలో పూరీ విజయం సాధించారు. ఆ సినిమాతో ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని అప్పట్లోనే ఇండస్ట్రీలో టాక్ వినిపించింది. ఇప్పుడు ఆ బాండింగ్ రెండో సినిమాకు దారితీస్తుందా? అన్నది చర్చనీయాంశమైంది.
ప్రస్తుతం పూరీ జగన్నాథ్ ఫామ్‌లో లేకపోయినా, ఆయన ప్రత్యేకమైన మేకింగ్ స్టైల్, పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌పై బాలకృష్ణ నమ్మకం ఉంచినట్లు సమాచారం. సరైన కథతో వస్తే పూరీతో మరోసారి పని చేయడానికి బాలయ్య సిద్ధంగా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. అఖండ విజయంతో బాలకృష్ణ కెరీర్‌లో కొత్త ఊపు వచ్చింది. యంగ్ డైరెక్టర్లతో కలిసి తన ఇమేజ్‌కు తగ్గ కథలను ఎంచుకోవడం ఆయన విజయాలకు ప్రధాన కారణంగా మారింది. ఇటీవల కాలంలో కథ ఎంపికలో బాలయ్య చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. దర్శకుడి పేరు కంటే కథలోని కొత్తదనం, పాత్ర బలానికే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నారని సమాచారం. ఇక పూరీ జగన్నాథ్ విషయానికి వస్తే, ఆయన ప్రస్తుతం విజయ్ సేతుపతితో ఓ కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కిస్తున్నారు. చాలాకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న పూరీ, ఈ సినిమాతో మళ్లీ తన పూర్వ వైభవాన్ని చాటాలని భావిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే, బాలయ్య?పూరీ కాంబోకు మరింత బలాన్నిస్తుందని టాక్ వినిపిస్తోంది. మొత్తానికి, బాలకృష్ణ-పూరీ జగన్నాథ్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతుందన్న వార్తలు అభిమానుల్లో ఆసక్తి పెంచుతున్నాయి.

# వారణాసి కోసం జార్జియాకు మహేశ్ బాబు

సూపర్‌స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'పై దేశవ్యాప్తంగా కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఫాంటసీ మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతోంది. కథను కె.వి. విజయేంద్ర ప్రసాద్, ఎస్.ఎస్. కాంచి అందిస్తుండగా, మాటలను దేవ కట్టా రచిస్తున్నారు. సంగీతాన్ని ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సమకూరుస్తున్నారు. సినిమాలో మహేశ్ బాబు ద్విపాత్రాభినయం చేయనున్నారని సమాచారం. 'రుద్ర'గా శక్తివంతమైన యోధుడిగా, అలాగే పౌరాణిక ఎపిసోడ్‌లో 'రాముడు'గా దర్శనమివ్వనున్నారని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకినీ' పాత్రలో నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల పరిచయంతోనే సినిమాపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. హైదరాబాద్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసిన యూనిట్, తదుపరి షెడ్యూల్ కోసం జార్జియాకు వెళుతున్నారు . ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే అడ్వెంచర్ ఎపిసోడ్‌లను విదేశీ లొకేషన్లలో తెరకెక్కించనున్నారని తెలుస్తోంది. అయితే జార్జియాకి వెళుతున్న మహేష్ బాబుకి భార్య నమ్రత, కూతురు సితార సెండాఫ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక ఇదిలా ఉంటే గ్రాండ్ యాక్షన్ బ్లాక్స్, భారీ సెట్స్ ఈ షెడ్యూల్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. రామాయణానికి సంబంధించిన ఎపిసోడ్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయిందని రాజమౌళి వెల్లడించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇది పూర్తిస్థాయి సైన్స్ ఫిక్షన్ సినిమా కాదని, ఫాంటసీ మైథలాజికల్ జానర్‌కే చెందినదని రాజమౌళి తెలిపారు. పురాణాల నేపథ్యాన్ని ఆధునిక యాక్షన్ అడ్వెంచర్ శైలిలో మేళవిస్తూ భిన్న కాలప్రవాహాలను కలిపే కథగా 'వారణాసి' రూపుదిద్దుకుంటోందని చెప్పారు. 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా మూవీ విడుదల కానుంది.



# కేరళ స్టోరీ మూవీపై హైకోర్టు విచారణ

## ముందుగా కోర్టులో చిత్ర ప్రదర్శనకు ఆదేశం

'ది కేరళ స్టోరీ 2' విడుదలకు ముందు కోర్టులో ప్రదర్శించాలని కేరళ హైకోర్టు పేర్కొంది. ఈ సినిమాలో కేరళను తప్పుగా చూపించారని ఆరోపణలు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయనే రాష్ట్ర ప్రజల ఆందోళనలను విస్మరించలేమని కోర్టు పేర్కొంది. ఈ సినిమా సెన్సార్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై మంగళవారం కేరళ హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టులు సాధారణంగా సినిమాలకు సంబంధించి భావవ్యక్తీకరణ స్వేచ్ఛ విషయంలో జోక్యం చేసుకోదు. కానీ.. ఈ సినిమా టైటిల్‌లో కేరళ రాష్ట్రం పేరు ఉపయోగించారని ఈ నేపథ్యంలో దీనిపై విచారణకు అంగీకరించినట్లు పేర్కొంది. ఫిబ్రవరి 25న 'ది కేరళ స్టోరీ 2'ను కోర్టులో ప్రదర్శించాలని ఆ తర్వాతే దీని సెన్సార్ విషయంలో నిర్ణయం తీసుకోగలమని తెలిపింది. కామాఖ్య నారాయణ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు ఇటీవల 'యూ/ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా రూపొందింది 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. టీజర్, ట్రైలర్లు విడుదలయ్యాక ఈ మూవీ కూడా చర్చనీయాంశంగా మారింది. దీనిపై తాజాగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ దీనిపై స్పందించారు. ఈ సినిమాపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. దీన్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 27న ఈ చిత్రం విడుదల కానుంది.



# చట్టం స్పోర్ట్స్

# సూపర్ 8 తొలిపోరులో శ్రీలంక చిత్తు



## ఇప్పుడు పాక్‌ను అదే తరహాలో ఓడించిన ఇంగ్లాడ్

## హ్యారీ బ్రూక్ అద్వితీయ సెంచరీతో గెలుపు

కొలంబో,ఫిబ్రవరి24 : సూపర్ 8 తొలిపోరులో శ్రీలంకను చిత్తు చేసిన ఇంగ్లండ్ రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ పని పట్టింది. పల్లెకెలె స్టేడియంలో హ్యారీ బ్రూక్(100) చిరస్మరణీయ శతకంతో పాక్ బౌలర్లపై విరుచుకపడ్డాడు. ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా వెరవని బ్రూక్.. అటాకింగ్ గేమ్‌తో.. కీలక భాగస్వామ్యాలతో లక్ష్యాన్ని కరిగించాడు. విజయానికి పది పరుగుల దూరంలో అతడు ఔటైనా విల్ జాక్స్(28) లాంఛనం పూర్తి చేశాడు. గ్రూప్ బీ నాకౌట్ దశలో రెండు వరుస విజయాలతో ఇంగ్లండ్ సెమీస్‌కు దూసుకెళ్లగా.. పాక్ ఆశలు ఆవిరయ్యాయి. మాజీ ఛాంపియన్ ఇంగ్లండ్ నాకౌట్ దశలో చెలరేగి ఆడుతోంది. ఆతిథ్య శ్రీలంకను 51 పరుగులు తేడాతో ఓడించిన.. హ్యారీ బ్రూక్ సేన పాకిస్థాన్‌పైనా ప్రతాపం చూపింది. 165 పరుగుల ఛేదనలో 54కే నాలుగు వికెట్లు పడినా.. బ్రూక్ క్రీజునంటుకొని చిరస్మరణీయ శతకంతో మ్యాచ్‌ను ఇంగ్లండ్ వైపు తిప్పాడు. సామ్ కరన్(16), విల్ జాక్స్(28)తో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి.. మ్యాచ్‌ను పాక్ నుంచి లాగేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ ఫిల్ సాల్ట్(0)ను అఫ్రిది గో÷-డలెన్ డక్‌గా ఔట్ చేసి షాకిచ్చాడు. ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న జోస్ బట్లర్(2)ను, జాకబ్ బెథెల్(8)ను ఔట్ చేసిన అఫ్రిది టాపార్డర్‌ను కూల్చి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలో పడేశాడు. 35కే మూడు వికెట్లు పడిన వేళ.. హ్యారీ బ్రూక్ (100) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో పాక్ బౌలర్లపై పైచేయి సాధించాడు. బ్యాంటన్ విఫలమైనా.. దూకుడుగా ఆడిన అతడు 28 బంతుల్లోనే అర్ధ శతకం సాధించాడు. సామ్ కరన్(16) జతగా కీలక భాగస్వామ్యం నెలకొప్పాడు. ఐదో వికెట్‌కు 28 బంతుల్లో 45 పరుగులు జోడించిన ద్వయాన్ని తారీక్ విడదీశాడు. లెగ్ సైడ్‌లో పెద్ద షాట్ ఆడిన కరన్ నేరుగా నవాజ్ చేతుల్లోకి క్యాచ్ ఇచ్చాడు. అనంతరం విల్ జాక్స్(28) జతగా.. బ్రూక్ గెలుపు బాధ్యత తీసుకున్నాడు. మిస్టరీ స్పిన్నర్ తారీఖ్ ఓవర్లో జాక్స్ సిక్సర్, బ్రూక్ ఫోర్ బాదడంతో సమీకరణం 24 బంతుల్లో 27 రన్స్‌కు చేరింది. ఆ తర్వాతి ఓవర్లోనే అఫ్రిదిని ఉతికేస్తూ జాక్స్ ఫోర్.. బ్రూక్ సిక్సర్‌తో శతకం పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాతి యార్కర్‌కు బ్రూక్ బౌల్డయ్యాడు. కానీ, అప్పటికే ఇంగ్లండ్ గెలుపు వాకిట నిలిచింది. 10 పరుగులే అవసరమవ్వగా.. నవాజ్ ఒకే ఓవర్లో జాక్స్, ఓవర్టన్ ఔట్ చేశాడు. ఆఖరి ఓవర్లో 3 రన్స్ కొట్టాల్సి రాగా.. ఆర్చర్ తొలి బంతికే బౌండరీ సాధించగా 2 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ గెలుపొందింది. తొలి ఓవర్లో జోఫ్రా ఆర్చర్ ఐదు పరుగులే ఇవ్వగా.. రెండో ఓవర్లోనే సయీం ఆయూబ్(7)ను ఆర్చర్ ఔట్ చేసి బ్రేకిచ్చాడు. సారథి సల్మాన్ అఘా(5)ను ఓవర్టన్ సూపర్ క్యాచ్‌తో పెవిలియన్ పంపాడు. అనంతరం ఓపెనర్ ఫర్హాన్(63)తో కలిసి బాబర్ ఆజాం(25) స్కోర్‌బోర్డును నడిపించాడు. వీర్దిదరూ ఆచితూచి ఆడుతూ 46 రన్స్ జోడించారు. బాబర్‌ను బౌల్డ్ చేసి కుదురుకున్న ఈ జోడీని జేమ ఓవర్టన్ విడదీశాడు.

# డేవిడ్ మిల్లర్‌తో రీల్

## ఇన్‌ఫ్లూయర్స్‌పై విమర్శల దాడి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24 :సూపర్ 8 తొలి మ్యాచ్‌లో భారత జట్టు దారుణ ఓటమిని అభిమానులను జీర్ణించుకోలేకపోతున్నారు. సెమీస్ అవకాశాల్ని సంక్లిష్టం చేసిన పరాజయంపై మండిపడుతున్న ఫ్యాన్స్.. ఓ ఇన్‌ఫ్లూయెన్సర్‌ను బెదిరింపులకు గురి చేశారు. ఇంతకూ ఆమెను ఎందుకు టార్గెట్ చేశారో తెలుసా.. అహ్మదాబాద్‌లో టీమిండియా ఓటమిలో కీలకమైన డేవిడ్ మిల్లర్ తో రీల్ చేసింది తను. ఇంకేముంది.. కొందరు అమెను ట్రోల్ చేస్తూ.. బెదిరింపులకు దిగారు. అత్యాచారం చేస్తామని, బొండంలా ఉన్నావని.. ఇలా బాడీషేమింగ్‌తో బాధ పెట్టారు. ఇవన్నీ భరించలేక తను ఈ రీల్‌ను తొలగించింది. అహ్మదాబాద్‌లో ఫిబ్రవరి 21న భారత్, దక్షిణాఫ్రికా తలపడగా.. ఆల్‌రౌండ్ షోతో సఫారీ టీమ్ 76 పరుగుల తేడాతో గెలుపొందింది.

సమిష్టి వైఫల్యంతో ఓడిన టీమిండియా అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. అసలే ఓటమిని తట్టుకోలేని ఫ్యాన్స్‌కు ప్రొటీస్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌తో ఇన్‌ఫ్లూయెన్సర్, ఆర్జే ప్రిన్సీ పారీక్ (ఖీఏ ఖసతినిఞా ఖజీసతీఠ) చేసిన రీల్ కనిపించింది. క్యాచ్ అనంతరం మిల్లర్‌తో మైదానంలో చేసిన రీల్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ప్రిన్సీ.. 'మిల్లర్ అద్భుతమైన బ్యాటర్ కదా.. మిల్లర్ మనమిద్దరం స్నేహితులం అనుకుంటున్నా' అని క్యాప్షన్ పెట్టింది. ఆ రీల్ చూసిన కొందరు ఆమెను ట్రోల్ చేశారు. బొద్దుగా ఉన్న ఆమెను బాడీ షేమింగ్ చేస్తూ కామెంట్లు పెట్టారు. అత్యాచారం చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు మరికొందరు నెటిజన్లు. తనను లక్ష్యంగా చేసుకొని వస్తున్న ట్రోల్స్‌ను తట్టుకోలేక ఫేస్‌బుక్ నుంచి మిల్లర్ రీల్‌ను తొలగించింది. ఈ విషయాన్ని మంగళవారం ఇన్‌స్టా వేదికగా ఆమె వెల్లడించింది. గతంలో భారత క్రికెటర్ హార్దిక్ పాండ్యాతోనూ ప్రిన్సీ రీల్ చేసి వైరలైంది. 'డేవిడ్ మిల్లర్‌తో తీసిన రీల్ వీడియోను ఫేస్‌బుక్ నుంచి తొలగించాను. గ్రాఫిక్ ఫొటోలు, అత్యాచార బెదిరింపులను.. బాడీషేమింగ్ కామెంట్లను భరించకలేక ఈ




నిర్ణయం తీసుకున్నా. ప్రస్తుతం నన్ను నేను కోల్పోయినట్టుఅనిపించింది' అని బాధతో కూడిన మెసేజ్ పెట్టింది ప్రిన్సీ. మిల్లర్‌తో రీల్ చేసిందని ప్రిన్సీని టా÷-గ్గ÷ట్ చేయడం భావ్యం కాదంటున్నారు పలువురు. 'ఆటగాళ్లకే కాదు అభిమానులకూ క్రీడా స్ఫూర్తి ఉండాల'ని కామెంట్లు పెడుతున్నారు కొందరు. ఇండియా మ్యాచ్ అనంతరం మిల్లర్‌తో ప్రిన్సీ చేసిన రీల్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంకా ఉంది.

# లక్నో సూపర్ జెయింట్స్

## కొత్త లోగో..జెర్సీ విడుదల




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి24** : ఐపీఎల్‌లో ప్రతిసారి గట్టి పోటీనిచ్చే లక్నో సూపర్ జెయింట్స్ వచ్చే సీజన్‌కు పక్కాగా సిద్ధమవుతోంది. ఇప్పటికే కోచింగ్ యూనిట్‌ను పటిష్టం చేసుకున్న లక్నో.. ఇకపై కొత్త లోగోతో మైదానంలోకి దిగనుంది. లావెండర్ రంగులో లక్నో పట్టణం చరిత్రను ప్రతిబింబించేలా గరుగ్మంతుడు, కిరీటం, ఏనుగు బొమ్మతో రూపొందించిన లోగో ప్రత్యేక ఆకర్షణగా మారింది. లక్నో ఫ్రాంచైజీ కొత్త లోగో ఉత్తరప్రదేశ్.. లక్నో పట్టణ విశిష్టతను, స్ఫూర్తిగాథను చాటేలా సరికొత్తగా.. అభిమానులకు అమితంగా నచ్చేలా రూపొందించారు. తాజా లోగోలో శక్తివంతమైన గరుడు, కిరీటం, ఏనుగు బొమ్మలు ఉన్నాయి. గరుడ (గరుత్మంతుడు) చిహ్నం ధైర్యానికి ప్రతీక. సవాళ్లను స్వీకరించడం.. వెనక్కి తిరిగి చూడకపోవడం, ఉన్నత శిఖరాలకు చేరడాన్ని సూచిస్తుంది. లక్నో జట్టు అనుసరించే భయమన్నది ఎరుగని క్రికెట్‌ను, సమిష్టిగా ఆడితే అసాధ్యమైన లక్ష్యమంటూ ఉండదని చాటుతుంది. కిరీటం విషయానికొస్తే దర్పం, బాధ్యతకు ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి లక్షలాదిమంది ఆశల్ని లక్నో జట్టు మోస్తుంది. లక్నో జెర్సీ ధరించడం ఎంతో గర్వకారణం. ప్రతిరోజు ఈ గౌరవాన్ని పొందాలని కిరీటం సూచిస్తుంది. కొత్త లోగుకు ఏనుగు బొమ్మ గుండెతో సమానం. బలం, తెలివి, ఓపిక, ఐక్యత.. ఈ లక్షణాలకు ప్రతిరూపమే ఏనుగు. ఫలితంతో సంబంధం లేకుండా సీజన్ సీజన్‌కు అభిమానుల నుంచి లభిస్తున్న నిరంతర మద్దతు, వారు చూపించే కృతజ్ఞతా భావానికి బొమ్మ ప్రతీక. క్లుప్తంగా చెప్పాలంటే లక్నో వీధులకు సబంధించిన లోగో ఇది. ఇంట్లో ఉండి క్రికెట్ మ్యాచ్‌లు చూసే కుటుంబాలు, ఏదో ఒకరోజు లక్నో జెర్సీ వేసుకోవాలని ఆశపడే యువతకు ఇది ప్రతిబింబం. కొత్త లోగో.. ఈ ప్రాంత చరిత్ర, గౌరవం, ఐకత్య సందేశాన్ని చాటుతుంది. ర్పీఎస్‌జీ గ్రూప్ ఛైర్మన్, లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా తమ కొత్త లోగోపై ఏమన్నారంటే.. 'ఈ కొత్త లోగో మా ఫ్రాంచైజీ భావోద్వేగానికి సంబంధించినది. మొదటి రోజు నుంచి ఉత్తరప్రదేశ్, లక్నో ప్రజలు లక్నో సూపర్ జెయింట్స్‌కు తమ హృదయాల్లో స్థానమిచ్చారు. అభిమానుల నమ్మకం, ప్రేమకు కృతజ్ఞతగా ఈ సింబల్‌ను రూపొందించాం. ఉన్నత స్థానానికి చేరాలనే మా కలకు గరుడ ప్రతీక. మైదానంలోకి దిగిన ప్రతిసారి గర్వపడే ప్రదర్శన చేయాలని కిరీటం సూచిస్తుంది. లక్నో ప్రాంత వైవిధ్యం, ధ్రుఢత్వానికి ఏనుగు సంకేతం. ఈ లోగోను మార్పుకోసమే తీసుకురాలేదు. ఇదొక ప్రామిస్. లక్నో సిటీని, ఇక్కడి మూలాలను మేము ఎంతగా గౌరవిస్తామో ఈ లోగో చెప్పకనే చెబుతుంది. ప్రతి పరుగు, వికెట్, మైదానంలోని ప్రతి క్షణం.. అభిమానుల ఎమోషన్స్‌ను చూపిస్తాయి. ఈ కొత్త లోగో ఇకపై లక్నో జట్టు జెర్సీపై, కిట్లపై, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్స్‌లోనూ కనిపించనుంది. మా ఫ్రాంచైజీ అధికారిక ప్రచార సంస్థలు.. కొత్త లోగోతో కొనసాగుతాయి' అని సంజీవ్ వెల్లడించారు.




# గల్లాలు పట్టుకున్న మహేశ్ బాబు, రాజమౌళి

## వారణాసిపై వర్మ ఎఐ వీడియో వైరల్

అసాధ్యాలను సైతం సుసాధ్యం చేస్తోంది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). ఏది నిజమో? ఏది అబద్ధమో? తెలుసుకోలేనంతగా సమాచారాన్ని వ్యాప్తి చేస్తోంది. ఏఐ సహాయంతో సృష్టించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల వేదికగా కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. అచ్చం అలాంటి ఒక వీడియోనే సినీ దర్శకుడు రామ్ గోపాల్‌వర్మ తాజాగా పంచుకున్నారు. ఇంతకీ అందులో ఏముందో స్టార్ హీరో మహేశ్‌బాబు , అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి గొడవ పడుతున్నట్లు ఉన్న ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'సినిమా ఈజ్ డెడ్' అంటూ వర్మ పంచుకున్న ఈ్గ÷టింగ్ వీడియోపై అనేక కామెంట్స్ వినిపిస్తున్నాయి. కొందరు ఈ క్రియేటివిటీని మెచ్చుకుంటుంటే, మరికొందరు తప్పుపడుతున్నారు. 'ఏఐతో ఏదైనా సాధ్యమే!' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'వారణాసి ప్రచారం సమయంలో కచ్చితంగా ఈ వీడియోను ప్లే చేస్తా'రని వ్యాఖ్యలు జోడిస్తున్నారు. 'మహేశ్ పాస్‌పోర్ట్ విషయంలోనే ఇద్దరూ గొడవపడుతున్నారు' అంటూ అభిమానులు స్పందించడం గమనార్హం. మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతోన్న ఎపిక్ యాక్షన్ అడ్వెంచర్ ఫిల్మ్ 'వారణాసి'. పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుగుతోన్న ఈ మూవీ వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా కథా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ ఇటీవల విడుదల చేసిన వీడియో, సినిమాకు సంబంధించి పలు విషయాలను తెలియజేస్తూ ఇచ్చిన ఇంటర్వ్యూలు 'వారణాసి'పై ఆసక్తి పెంచాయి.



Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999